జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
గురువారం, 25, జులై 2024 | 4 పేజీలు

## ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభం





2లో..

# గంజాయ్.. ఎంజాయ్

**రెంజల్ ప్రజా జ్యోతి :** గంజాయి విక్రయాలు చాప కింద నీరుల విస్తరిస్తున్నాయి. పట్టణంలోనే కాకుండా పల్లెలకు కూడా గంజాయి మత్తు పాకుతుంది. ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు, యువత దీనికి అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవడం వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తుంది.

- గంజాయి విక్రయించిన, సేవించిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం



# తెలంగాణకు బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది

**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా బోధన్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీఓ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వము జూలై 23వ తేదీ మంగళవారం నాడు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.బడ్జెట్లో పేద ప్రజలు,మధ్యతరగతి ప్రజల కోసం కాకుండా దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులకు పూర్తిస్థాయిలో కేటాయించటం జరిగిందని ఆరోపించారు.దీనితో పాటు తెలంగాణ రాష్ట్రానికి,ఇతర రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించడంలో పూర్తి వైఫల్యం చెందింది.తమకు మద్దతు ఇస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధుల కేటాయిస్తూ తన రాజకీయ నీతిని కేంద్ర ప్రభుత్వం చెప్పకనే చెప్పినట్టుగా ప్రదర్శించింది.ఇది సరైన పద్ధతి కాదని దేశంలో గ్రామీణ ఉపాధి హామీ కొరకు మేధావులు అలాగే ఇతరులకు కూడా సుమారుగా రెండు లక్షల నలభై కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి సూచన చేస్తే కేంద్ర ప్రభుత్వం మట్టుకు 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది.అలాగే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలి.సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి.గ్రామీణ ప్రాంతం తో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీని విస్తరించాలని అన్నారు.ఆహార పదార్థాల ధరలు మూడు పాయింట్ ఐదు శాతం నుండి 7.5% పెరిగాయని వాటిని




నియంత్రించాలని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ఆహార పదార్థాల సబ్సిడీ గత సంవత్సరం రెండు లక్షల 12 కోట్లు కేటాయించారు కానీ ఈ సంవత్సరం రెండు లక్షల ఐదు కోట్లు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసం అన్నారు.బడ్జెట్ లో ఏడు కోట్లు తగ్గించిన మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 85 లక్షల కోట్ల కుటుంబాలకు ఆకలితో ఉండే పరిస్థితులు నెలకో నున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తిరునగరి శశికళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు గైని రాములు, షేక్ నజీర్,అడప బోర్ర సాయిలు,పల్లికొండ షింటు సాయినాథ్,నేహల్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు

**ఎడపల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి మండలం బాపునగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత నియమ నిష్ఠలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను,పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులందరినీ సుభిక్షంగా ఉంచాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రంజిత్,రాము,రాజ్ కుమార్ స్వామి, కిషోర్, నరసింహులు, శేఖర్,వెంకట్,శివ,సంజు కుమార్,రాజశేఖర్, పోచయ్య,లింగం, సింహాద్రి,గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**ఎడపల్లి,జూలై 24 (ప్రజా జ్యోతి) :**

పెద్దపల్లి మండలం లోని ఏ ఆర్ పి క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై ఎడపల్లి పోలీస్ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మేదార్ భీమ్రావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇంట్లో తమ తల్లిదండ్రులకు అలవాటు ఉంటే వారికి అవగాహన కల్పించి మాన్పించే విధంగా కృషి చేయాలన్నారు.అలాగే ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందికరంగాను చీకటి మయంగా మారుతుందని అన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లను చేసుకొని ముందుకు నడవాలని ఎలాంటి దురలవాట్లకు బానిస కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గణేష్,కేశవ్, లాల్,ఉపాధ్యాయులు సాయిలు, సంగీత,స్రవంతి, సురేందర్ గౌడ్,రాజేశ్వర్, రాజ్యలక్ష్మి,భూషణ్,సి ఆర్ పి సుమలత,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో చెరువు కట్టలపై మొక్కలు నాటుట

**కోటగిరి, జూలై 24, ప్రజా జ్యోతి.**కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ చెరువు కట్టపై వన మహోత్సవం బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్, మాట్లాడుతూ కోటగిరి మండలం లింగాపూర్ గ్రామంలో చెరువు కట్ట పైన ఈత ఖజురా చెట్ల మొక్కలను నాటడం జరిగింది టిఎష్టి గీతా కార్మికులు చెరుకట్టల పైన ఈత తాటి ఖర్జూర చెట్లను సుమారు 500 ఈత మొక్కలను పెట్టడం జరిగింది గీత కార్మికులు చెరువు కట్టల పైన ప్రభుత్వ స్థలాల పైన ఈత మొక్కలు నాటుకొని చెట్లను పెంచుకోవడం వలన రాబోయే రోజులలో గీత వృత్తి మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందని సహకార సంఘాలు టిఎష్టి కార్మికులు వన పెంపకం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులోనే భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ చెట్ల ద్వారా రాబోయే రోజులలో ప్రజలకు స్వచ్ఛమైన కళ్ళుని ఇవ్వటానికి తోడ్పడుతుందని అన్నారు ప్రభుత్వం వన పెంపకానికి గ్రామాలలో ఐదు ఎకరాల భూమిని సహకార సంఘాలకు 10 ఎకరాలు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ టి ఎఫ్ టి కార్మికులు రాజా గౌడ్, గంగాధర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం మండల కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బి వెంక గౌడ్, శ్రీధర్ గౌడ్, బి పండరి గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభం




**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :-** ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా బుధవారం బోధన్ ఆర్టీసీ డిపోలో వారోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా బోధన్ ఏసిపి శ్రీనివాస్,విశిష్ట అతిథిగా ఎంవిఐ శ్రీనివాస్ హాజరైనారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డ్రైవర్లకు సూచించారు.అలాగే ప్రజలు అత్యంత సురక్షిత మైన డ్రైవర్లతో నడపబడే ప్రజా రవాణాను ఆదరించాలని విజ్ఞప్తి చేసారు.అనంతరం ఉత్తమ డ్రైవర్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసి సన్మానించారు. ఆర్టీసీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్ సూపర్వైజర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ సాయి రెడ్డి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి



**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :** వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయిరెడ్డి,దేవాదాయ శాఖ ఉన్నత ఉద్యోగి శాంతి తో అక్రమ సంబంధం కలిగి ఉండి ఒక మగ బిడ్డకు జన్మకు కారణమైనట్లుగా ఆరోపణలు ఎదుర్కొన్న విజయ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ, తెలుగు దేశం పార్టీ నిజామాబాద్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,న్యాయవాది సీహెచ్ వి హన్మంతరావు డిమాండ్ చేశారు.విజయ్ సాయిరెడ్డి విశాఖపట్నం లోని పలు ప్రభుత్వ,ప్రైవేటు, వ్యక్తులకు చెందిన విలువైన భూములను అక్రమించినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నట్లు గుర్తుచేశారు.శాంతి భర్త మదన్ మోహన్,విజయ్ సాయిరెడ్డి పై స్పష్టమైన ఆరోపణలతో ఉన్నత అధికారులతో ఫిర్యాదు చేసినందున విజయ్ సాయిరెడ్డి డిఎన్ఏ పరీక్షకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు.రాజకీయ ఉన్నత పదవులను అడ్డంగా పెట్టుకొని విలువైన భూములను కొల్లగొట్టడంతో పాటు అనైతిక చర్యలకు పాటుపడ్డ విజయ్ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజాస్వామిక వాధులు కోరుతున్నారని అన్నారు.దినితోపాటు విజయ సాయిరెడ్డి అక్రమాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం విజయ సాయిరెడ్డి అక్రమ చర్యలను కూలంకషంగా పరిశీలించడంతో పాటి ఆయనకు సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.శాంతి మదన్ మోహన్ దంపతులతో పాటు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.

# పిజిటి మరియు టీజీటీలు మూకుమ్మడి రాజీనామా

**సిరికొండ జూలై 24 ప్రజా జ్యోతి (ప్రతినిధి):** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల పనిచేస్తున్న రెగ్యులర్ పిజిటి మరియు టీజీటీ ఉపాధ్యాయులు బుధవారం మూకుమ్మడిగా టిఎం ఎస్ టి ఏ సభ్యత్వానికి రాజీనామా చేశారు. గత 11 సంవత్సరాలుగా బదిలీలకు నోచుకోకుండా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. బదిలీలు చేయించడంలో టీ ఎం ఎస్ టి ఏ విఫలమైనందున అట్టి సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం పిఆర్టియుతోనే సాధ్యం

### పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయాలంటే కేవలం పిఆర్టియు తోనే సాధ్యమవుతుందని పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని నీల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెంజల్ మండలం పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పి ఆర్ టి యు సభ్యత పక్షోత్సవంలో భాగంగా రెంజల్ మండలంలోని ఉపాధ్యాయుల సభ్యత నమోదు చేపడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, వారి సేవలో పిఆర్టియు ముందుంటుందని, ఎస్జిటి ఉపాధ్యాయులకు నూతనంగా 5000 రూపాయలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను అతి త్వరగా మంజూరు చేయించడం, ఉపాధ్యాయుల ప్రమోషన్ ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘం తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ లను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి నిధులను విడుదల చేయిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఉపాధ్యాయులు అందరూ సంఘటితంగా ఉండి, సంఘానికి వెన్నుదన్నుగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.



సమస్యలను పురస్కరించాలంటే పిఆర్టిలో సభ్యుడిగా ఉంటేనే మన బలమే పిఆర్టియు కు ధైర్యం అని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరించి ఘనత పిఆర్టియు కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇల్లెపు శంకర్, పి ఆర్ టి యు మండల కార్యదర్శి సాయా రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, కిషోర్, శంకర్, రఫిక్, తాహెర్, అజీమ్, అయూబ్ మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాటపూర్ లో ప్రత్యేకంగా సానిటేషన్ పనులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** మండలంలోని సాటపూర్ గ్రామంలో గల ప్రధాన మురికి కాలువలను జెసిబి సహాయంతో పనులను చేపట్టినట్లు ఎంపివో రఫీ హైమద్ తెలిపారు. బుధవారం సాటాపూర్ గ్రామంలో గల పలు ప్రధాన మురికి కాలువలు కూడుకపోవడంతో తొలగించేందుకు జెసిబి సహాయంతో పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో మురికి కాలువలు శుభ్రం లేకపోవడంతో, రోడ్ల పైకి మురికి నీరు రావడంతో ప్రజలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సిబ్బందితో కాని పనిని ప్రత్యేకంగా జెసిబి సహాయంతో మురికి కాలువలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ ఆలీ, కంప్యూటర్ ఆపరేటర్ మంగు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది





### జిల్లా మోర్చ అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక

**మాక్లూర్,(ప్రజాజ్యోతి,జులై 24**

కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను నమ్మి ఓటేస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని జిల్లా మోర్చ అధ్యక్షురాలు వంచారెడ్డి ప్రవళిక అన్నారు. మాక్లూర్ మండల కార్యవర్గ సమావేశం మామిడిపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంచరెడ్డి ప్రవళిక హాజరయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంతోష్,నాయకులు అనిల్, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో అభివృద్ధి, అధికారుల పని తిరును పర్యవేక్షించినట్రైనింగ్ అడిషనల్ కలెక్టర్ శ్రీ సంకిత్ కుమార్



**ప్రజాజ్యోతిభీమ్ గల్ :జులై 24 :** నిజామాబాదు జిల్లా భీమ్ గల్ మండలం పెద్దమ్మ కడితండ ,కొత్త తండా మరియు రహత్ నగర్ గ్రామాలను ట్రైని అడిషనల్ కలెక్టర్ గ్రామాలను సందర్శించినారు .. ఈ సందర్శనలో భాగంగా గ్రామంలో డంపింగ్ షెడ్డు నర్సరీ పల్లె ప్రకృతి వనం అంగన్వాడి స్కూల్స్ ప్రైమరీ స్కూల్స్ సానిటేషన్ భాగంలో ఇంటింటికి తిరుగుతూ పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ రికార్డ్స్ పరిశీలించారు .గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఇందులో భాగంగా శ్రీ శివ కృష్ణ డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్మూర్ , శ్రీ గంగుల సంతోష్ కుమార్ ఎంపీడీవో ,శ్రీ జావిద్ అలీ ఎం పి ఓ ,రవీందర్ ఏపిఎం, ఐకెపి సిబ్బంది నరేష్ ,శీను ,గంగాధర్ , ఈజీఎస్ సిబ్బంది రమేష్ ,గణేష్ పూర్ణచంద్ ,పంచాయతీ కార్యదర్శులు మమత ,శిరీష మరియు తిరుపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీ,బాలింతలకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలి

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** అంగన్వాడి కేంద్ర పరిధిలోని గర్భిణీ, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్టలో గల మూడు అంగన్వాడి కేంద్రాలలో ఆమె తనిఖీ చేపట్టారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు మరియు గర్భిణీ,బాలింతలకు అందిస్తున్న పోషకాహారాల, గుడ్లు, చిన్నారుల బరువు సూచికల రికార్డులను తనిఖీ చేపట్టారు. అనంతరం అంగన్వాడిలో చేరినటువంటి నూతన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టా, అంగన్వాడి కేంద్ర ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థుల తల్లులు, గర్భిణీ, బాలింతలు, సిబ్బంది తదితరులున్నారు.



# మీ ఇంటి వద్దకే ఈపీఎఫ్

### నిధి ఆప్ కె నికట్ 2.0

**నిజామాబాద్,జులై 24 ప్రజా జ్యోతి (బ్యూరో):** జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి నందు ఈ నెల 29 వ తేదీ న సిహెచ్ ఎం పుల్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలో,సుందర శివరావు ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ తాడ్వోల్, బాన్స్ వాడ,కామారెడ్డి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని, బి.గణేష్ కుమార్ పీఎఫ్ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణ పరిష్కారం చేయబడతాయని తెలిపారు.

# బదిలీపై వెళ్లిన పిఆర్టియు ప్రధాన కార్యదర్శి కి ఘనంగా సన్మానం

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** మండలంలో 19 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, పి ఆర్ టి యు సంఘానికి అహర్నిశలు కృషిచేసి, బదిలీపై వెళ్తున్న పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి సాయ రెడ్డికి రెంజల్ మండల పిఆర్టియు శాఖ పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని రెంజల్ మండల పిఆర్టియు అధ్యక్షులు సోమలింగం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సాయి రెడ్డికి పిఆర్టియు శాఖ మరియు ఎంపీడీవో శ్రీనివాస్, పూలమాల శాలువతో సన్మానం చేపట్టారు. ఉపాధ్యాయ వృత్తిలో మండలంలో ఎన్నో సేవలను అందించి ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇల్లెపు శంకర్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పి ఆర్ టి యు రెంజల్ మండల శాఖ నాయకులు తాహెర్, సునీల్, కిషోర్, కృష్ణ , అజీమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# గుండె సంబంధిత వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నిజామాబాద్ జూలై 24 ప్రజా జ్యోతి బ్యూరో**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 26వ తేదీన వైద్య ఆరోగ్యశాఖ మరియు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు ఉచిత గుండె సంబంధిత వ్యాధుల శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రూమ్ నంబరు 435 లో 4వ అంతస్తులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను తెల్ల రేషన్ కార్డు ఆహార భద్రత కార్డు ఆధార్ కార్డు పిల్లలది వారి తల్లిదండ్రులది పిల్లల జనన ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం పిల్లలది వారి తల్లిదండ్రులది మునుపాటి ఆరోగ్య కార్డులు తదితరాలతో సంప్రదించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇద్దరు సీఈఓల తొలగింపు త్వరలో ఇంచార్జి చైర్మెన్ తొలగింపు

**చైర్మెన్ పదవి కోసం మరో డైరెక్టర్ పాకులాట**
**మద్దతు తెలిపే ఒక్కో డైరెక్టర్ కీ 2 లక్షలు ఇస్తా అంటున్న డైరెక్టర్**
**ఇంచార్జి చైర్మెన్ ఇచ్చిన ఒక్కో లక్ష ఇచ్చేస్తామంటున్న డైరెక్టర్లు**
**దిక్కు తోచని స్థితిలో ఇంచార్జి చైర్మెన్**

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 24**

జిల్లాలో అతిపెద్ద సొసైటీగా పేరొందిన మాక్లూర్ సొసైటీలో జరిగిన అవకతకలపై మంగళవారం ఇద్దరు సీఈఓ లను తోగించడం జరిగింది.అలాగే 2007 నుండి 2018 వరకు కూడా లెక్కలు తేల్చాలని అసిస్టెంట్ రిజిస్టర్ రామవతి నీ డైరెక్టర్లు కోరడం జరిగింది.త్వరలో ఇంచార్జి చైర్మెన్ అశోక్ ను కూడా తొలగిస్తామని డైరెక్టర్లు త్వరలో అందరం తీర్మానం చేస్తామని తెలిపారు.ఇంచార్జి చైర్మెన్ అశోక్ ఒక్కో డైరెక్టర్ కి ఒక్క లక్ష రూపాయలు ఇవ్వగా నీ డబ్బులు ఇచ్చేస్తమాంటు డైరెక్టర్లు వాపోయారు.మరో డైరెక్టర్ చైర్మెన్ పదవి కోసం పాకులాట మొదలు పెట్టారు.ఒక్కో డైరెక్టర్ కీ రెండు లక్షల రూపాయలు ఇస్తానంటు డైరెక్టర్లలను మచ్చిక చేసే పనిలో పడ్డారు.మంగళవారం జరిగిన సమావేశంలో డైరెక్టర్లు త్వరలో తీర్మానం చేయాలని ఒక నిర్ణయానికి వచ్చామని డైరెక్టర్లు తెలిపారు.ఇంచార్జి చైర్మెన్ అశోక్ 6 నెలల కాలంలో 18 లక్షల వరకు సొసైటీ డబ్బులు తీసుకున్నారని డైరెక్టర్లు తెలిపారు.తొలగిపోయిన సీఈఓ లలో ఒకరికి ఇవ్వాల్సిన రియల్ ఎస్టేట్



పొత్తు డబ్బులను సొసైటీ సొమ్ము నుండి ఇచ్చారని డైరెక్టర్లు తెలిపారు.దీనికోసమే ఆ సీఈఓ ను డిప్యూటేషన్ పై తీసుకురాగా ఫలితం మాత్రం లభించలేదు.అలాగే సొసైటీలో జరిగిన అవినీతి లెక్కలను త్వరగా తేల్చాలని డైరెక్టర్లు,సొసైటీ సంఘ రైతులు అధికారులను వేడుకుంటున్నారు.దీంతో తన ఇంచార్జి పదవి ఎక్కడ పోతుందోనని దిక్కు తోచని స్థితిలో ఉన్నారని మిగతా డైరెక్టర్లు తెలిపారు.

# తెలంగాణ యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలి

**తే.యూ పి.డి.ఎస్.యూ**

**జామాబాద్,జూలై 24 ప్రజా జ్యోతి (బ్యూరో):**
తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలని తే.యూ పీ డి ఎస్ యూ నాయకులు రవీందర్, అక్షయ్ లు డిమాండ్ చేశారు.బుధవారం డిచ్ పల్లి మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్ లో పత్రికా విలేకరుల సమావేశం తే. యూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు రవీందర్ మాట్లాడుతూ... తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని గత పాలకులు విసి ధ్వంసం చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడాలని, రాష్ట్ర బడ్జెట్ లో యూనివర్సిటీ కి 200 కోట్లు కేటాయించాలని,రెగ్యులర్ వీసీలను నియమించాలని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీ హాస్టల్ ల లో నాణ్యమైన భోజనం అందించాలని,మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అక్రమ నిర్బంధాన్ని




ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, అర్జున్, రాకేష్ ,సాయి కృష్ణ, సాయి ప్రకాష్, మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గాన్ని పట్టించుకోని కేంద్రబడ్జెట్

**నిజామాబాద్, జులై 24 ప్రజా జ్యోతి (బ్యూరో):**
భారత సర్కారు కేంద్ర బడ్జెట్ను పార్లమెంటులో ప్రవేశ పెట్టిందని,దానిపై భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బి భూమన్న మాట్లాడుతూ... పనిచేసే కార్మికులు లేకపోతే నడవగలిగిన వ్యవస్థ ఏది లేదని, అలాంటప్పుడు కార్మికుల గురించి బడ్జెట్లో ఏమైనా కేటాయింపులు చేస్తారని ఆశించడం జరిగిందని, దేశవ్యాప్తంగా గల 30 కోట్ల కార్మికులకు తీవ్రమైన నిరాశ మన కేంద్ర బడ్జెట్ లో ఉందని,ఇప్పటికే నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసిందని,బడ్జెట్లో కేటాయింపులు లేవు. దేశమంటే రైతులు, కార్మికులు మాత్రమేనని అసాధారణ దేశ భక్తుడు, దేశము నుండి బ్రిటిష్ వాళ్ళను తరిమి వేయడానికి అమూల్యమైన త్యాగాలను కొనసాగించిన షాహీద్ భగత్ సింగ్ నాటి పార్లమెంటులో ఒక బాంబులు వేసి చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దేశభక్తులమని హిందూ ధర్మ సంరక్షకులమని తమకు తాము ప్రకటించుకున్నటువంటి భాజపా నాయకత్వంలోని సర్కారు కార్మికులను పట్టించుకోక పోవడం దేశద్రోహమే అవుతుంది. కాబట్టి కార్మికుల గురించి యూనియన్ బడ్జెట్ లో దృష్టి సారించాలని కోరుతున్నాం.కరోనా కాలంలో సైతం ఆహార వస్తువుల సరఫరాకై నిరంతరం శ్రమించినటువంటి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని చాలా కాలంగా డిమాండ్ కొనసాగుతూ ఉన్నది. 2016 అక్టోబర్ లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం కింద ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఉండాలి. దాని అమలుకు ఎలాంటి చర్య చేపట్టలేదు. ప్రావిడెంట్ ఫండ్ లో కార్మికులకు ఇవ్వాల్సిన వడ్డీని పెంచి ఉండవలసింది. ఈశ్రమ్ కింద దరఖాస్తులు సేకరించబడ్డాయి. కానీ వారికి అతి గతి లేదు. ఈ స్కీము కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించి ఉంటారని భావించాం. అనేక రకాల కార్మికులు ఉన్నారు ఏ ఒక్క కార్మికుల గురించి కూడా బడ్జెట్ పట్టించుకోలేదు.కార్మికుల గురించి పట్టించుకోని బడ్జెట్ను మేము నిరసిస్తున్నాం. పునరాలోచన చేసి కార్మికులకు తగిన విధంగా మేలు చేసినట్టుగా బడ్జెట్లో మార్పులు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తరపున మేము డిమాండ్ చేస్తున్నాం.ఈ సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం మోహన్, జిల్లా నాయకులు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున శంషు పాల్గొన్నారు.




# నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల: జూలై 24 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మనాల అడ్డబోర్ తండా గ్రామానికి చెందిన అజ్మీరా కిషన్ అనే వ్యక్తి తన ఇద్దరి స్నేహితులతో ఆర్మేనియం దేశంలో లక్షల్లో జీతాలతో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,అమాయక ప్రజలకు వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి గల్ఫ్ దేశాలకు పంపకుండా మోసాలకు పాల్పడుతున్నా అజ్మీరా కిషన్ ను అరెస్ట్ చేసినట్టు జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అజ్మీరా కిషన్ అనే వ్యక్తి మానాల కు చెందిన కోల కృష్ణం రాజు అనే వ్యక్తి ని ఉపాధి నిమిత్తం అర్మేనియా అక్కడి నుండి రష్యా దేశానికి పంపిస్తా అని నెలకు లక్ష జీతం వస్తుంది అని మాయమాటలు చెప్పి అర్మేనియా దేశానికి పంపించడానికి 4,50,000/- రూపాయలు ఖర్చు అవుతుందని అవి కట్టిన నెల రోజుల లోపు అర్మేనియా దేశానికి పంపిస్తా చెప్పగా, అదేవిధంగా పెగ్గెర్ల కి చెందిన తేలు రంజిత్ అనే వ్యక్తి వద్ద 7,50,00/-, మెట్పల్లి కి చెందిన గరిపెల్లి శశిధర్ వద్ద 6,50,000/- నరేష్ అంబారిపేట వద్ద 4,70,000/- ఆత్మకూరు కి చెందిన పుప్పాల సందీప్ వద్ద 7,50,000/- ముద్రిమాడు కి చెందిన అమరకొండా అనిల్ వద్ద 4,30,000/- మల్లేష్ వద్ద 4,50,000/- , మెట్పల్లి కి.చెందిన గుంటుగా రాజేష్ వద్ద 2,50,000/- తీసుకొని వారికి విసిట్ విజాలు ఇచ్చి ఆర్మేనియం దేశం పంపి అక్కడ మూడు నెలలు ఉంచుకొని ఎలాంటి పని చూపించకుండా ,అక్కడ ఎలాంటి వసతులు కల్పించకుండా అజ్మీర కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ అను ముగ్గురు వ్యక్తులు మోసాలకు పాల్పడగా కోల కృష్ణం రాజు పిర్యాదు మేరకు రుద్రంగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అజ్మీర కిషన్ అరెస్ట్ చేయడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలో అజ్మీరా కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ చేతిలో మోసపోయిన బాధితులు 60 కి పైగా ఉన్నారని వారు మీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని తెలిపారు. ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడుతం అని హెచ్చరించారు.గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

# ఆర్ఎఫ్సిఎల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**విజిలెన్సు కమిషన్ కు పిర్యాదు చేస్తాం**
**మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి**

**గోదావరిఖని , జులై 24 (ప్రజాజ్యోతి) :** ఆర్ ఎఫ్ సి ఎల్ వరుస ప్రమాదాలకు కారకులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని అర్ ఎఫ్ సీ ఎల్ మజ్దూర్ యూనియన్ నాయకులు అంబటి నరేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎరువుల కర్మాగారంలో బుధవారం తెల్లవారు జామున జూల లిఫ్టర్ తెగి పడిన ప్రమాద సంఘటన స్థలంలో కార్మికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఇది ముమ్మాటికి మెకానికల్ డి జి ఎం రమేష్ ఠాకూర్ , సివిల్ డి జి ఎం విఠల్ కుమార్, రక్షణ అధికారి విజయ్ ఉద్దేశ పూర్వక నిర్లక్షమేనని ఆరోపించారు.ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు కర్మాగారం లో జరుగుతున్నాయని దీనికి డెప్యూటేషన్ పై లాంగ్ స్టాండింగ్ లో ఉన్న అధికారులు మెకానికల్ జి ఎం రమేష్ ఠాకూర్ , సివిల్ డి జి ఎం విఠల్ కుమార్ ల అవినీతి మయమైన ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యం వల్ల పరిశ్రమ ఉనికికి ప్రమాదం కలుగనుందని, కార్మికుల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అధికారులపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నప్పటికి వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే వారి పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేని పక్షంలో ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే విజిలెన్స్ కమిషన్,తో పాటు మినిస్ట్రీ ఆఫ్ ఫెర్టిలైజర్స్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

